


# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ


ఆదివారం 22-06-2025 పేజీలు : 10


వరంగల్, జూన్ 21: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో మరింత జాప్యం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 2న తొలి విడత కింద రూ.లక్షలోపు యూనిట్లను మంజూరు చేస్తామని ప్రకటించినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. ఆఫ్‌లైన్‌లో విచారణ పూర్తి చేశారు. అర్హులను ఎంపిక చేశారు కానీ అమలులో ఆలస్యం జరుగుతోంది. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ పథకానికి అంచనాలకు మించి దరఖాస్తులు వచ్చాయి. ఈ క్రమంలో అర్హులకే రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దరఖాస్తులను పునఃపరిశీలన చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. దీంతో రాజీవ్ యువ వికాసం పథకం అమలులో వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఈ పథకానికి సంబంధించి రుణ లక్ష్యం తక్కువగా ఉండటం, దరఖాస్తులు ఎక్కువగా ఉండటంతో ఇప్పట్లో ఈ పథకం పట్టాలపైకి వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. రాయితీపై రూ.50వేల నుంచి నాలుగు లక్షల రూపాయల వరకు రుణాలు అందించాలనే ఉద్దేశంతో యువత నుంచి నెల కిందట ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు వేర్వేరుగా దరఖాస్తులు స్వీకరించాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 28,116దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఎస్సీలు 6,836, ఎస్టీలు 7,233, బీసీలు 12,096, మైనార్టీలు 1,918, క్రిస్టియన్లు 33మంది దరఖాస్తులు చేసుకున్నారు.



# యువ వికాసం మరింత జాప్యం

- జూన్ 2నమంజూరు పత్రాలు ఇస్తామని వాయిదా - ఆన్‌లైన్‌లో దరఖాస్తులు - ఆఫ్‌లైన్‌లో విచారణ.. అర్హుల ఎంపిక పూర్తి



## ఆరోగ్యకర జీవనయానానికి యోగా ఎంతో ముఖ్యం

- నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ


9 లో..


## యోగా భారతీయ వారసత్వ సంపద

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.




10

## బండలపై వరద పాశం.. నాలుకతో నాకారు



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
వర్షాలు సమృద్ధిగా కురవాలని నాలుకతో వరద పాశం నాకడం అనే వింత ఆచారం ములుగు జిల్లా ములుగు మండలం కొత్తూరు దేవుని గుట్టపై శనివారం నిర్వహించారు. కాకతీయుల కాలం నాటి పురాతన దేవుని గుట్టపైకి భక్తులు తరలివచ్చి అక్కడ వెలసిన లక్ష్మీనర్సింహా స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి కొత్తూరు గ్రామ పరిసర ప్రాంతాల ప్రజలు హాజరై శ్రీలక్ష్మీ నర్సింహస్వామిని దర్శించుకొని బియ్యం చక్కర బెల్లం పాలతో నైవేద్యాన్ని తయారుచేసి స్వామివారికి సమర్పించి బండలపై ప్రసాదాన్ని ఉంచి నాలుకతో నాకడం జరిగింది. ఇక్కడ ఈ ప్రాంతంలో వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని ఈ కార్యక్రమాన్ని అనాదికాలం నుండి నిర్వహిస్తున్నారు. అది నెరవేరాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు

**ఫుడ్ స్టాల్స్ ను ప్రారంభించిన కమిషనర్ బి.శ్రీనివాస్.**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూన్ 21:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి 100 రోజుల పట్టణ ప్రణాళికలో భాగంగా శనివారం రోజున మెప్మా ఆధ్వర్యంలో భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ గారి కార్యాలయం వద్ద ఫుడ్ స్టాల్ ని ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని ఫుడ్ స్టాల్స్ ని ప్రారంభించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వీధివిక్రయదారిలో తయారు చేసినటువంటి ఫుడ్ పూర్తి రుచి, శుభ్రతతో కూడికున్నదని వీటిని ప్రజలు ఆదరించాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మెప్మా డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ వి రాజేశ్వరి , కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎస్ నిర్మల , మెప్మా రిసోర్స్ పర్సన్స్ అందరూ పాల్గొనడం జరిగినది.

## మెడికవర్ హాస్పిటల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**వరంగల్ సిటీ, జూన్ 21(ప్రజాజ్యోతి):** మెడికవర్ హాస్పిటల్ వరంగల్ లో



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు, నర్సులు, ఉద్యోగులు పాల్గొని యోగాఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు పలు ఆసనాలు మరియు ప్రాణాయామాలను చూపించి వాటి ప్రయోజనాలను, యోగా ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుస్తుందో, మానసిక ఒత్తిడిని తగ్గించడంలో ఎలా ఉపయోగపడుతుందో అందరికి వివరించారు. ఈ సందర్భంగా సెంటర్ హెడ్ నమ్రత మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోజూ కనీసం 30 నిమిషాలు యోగా చేయాలి. ఇది మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. యోగా జీవనశైలిలో భాగం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ హెడ్ హరినాథ్ గుప్తా మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలి

**టిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి ,జూన్ 21, ప్రజా జ్యోతి:**
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోరాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు ఈ సన్నాహక సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబిపరుపటి శ్రీనివాస్ రెడ్డిపరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, గ్రామ పార్టీ ఇంచార్జి గాదె రవీందర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్స్థానిక నాయకులు అయిన పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్,మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, దేవస్థానం మాజీ డైరెక్టర్ చిన్నల యాకయ్య, పార్టీ ముఖ్య నాయకులు ఐత కుమార్ అక్బర్, కాస్రబోయిన రాజు, కాస్రబోయిన కుమారస్వామి ఎనగందుల యాదగిరి, పిరని వెంకన్న, చిన్నల యాదగిరి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, బండారి అశోక్, డిష్ అశోక్, మైస వెంకటేశం, యూసుఫ్, ఐత రవి, చందు లక్ష్మన్,కాంతుల జంపి, ఉబ్బని కిషోర్, పిరని రాజు, పిరని రవీందర్,పిల్లి భాస్కర్, గారే కుమార్

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**శరీరాన్ని ఆరోగ్యంగా,మనసును ప్రశాంతంగా ఉంచే శక్తివంతమైన సాధనమే యోగా**

**మండల అధ్యక్షులుగుర్రపు నాగరాజు గౌడ్**



**టేకుమట్ల జూన్ 21 ప్రజాజ్యోతి న్యూస్:**
భారతీయ జనతా పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని శాంతినికేతన్ హైస్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగ దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం గుర్రపు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మిక కళా యోగా నేడువిశ్వవ్యాప్తంగా మన్ననలు పొందడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. శరీరక,మానసిక సామర్థ్యాలను పెంచి మనిషికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే యోగా చేద్దాం ఆరోగ్యకర సమాజానికి బాటలు వేద్దాం ప్రతి ఒక్కరు యోగా చేయాలని దీనితో మానసిక శారీరక ఉపశమనం పొందవచ్చు అని సూచించారు. యోగా చేయడానికి చిన్న పెద్ద అనే వయసు తేడా లేదని ప్రతి ఒక్కరు యోగాచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బిక్కినేని సంపత్ రావు,బట్టల మొగిలి,మండల ప్రధాన కార్యదర్శి గాజుల అజయ్,బిల్లా కొమురయ్య,దానవీన కుమార్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి ముత్యాలమ్మ గుడికి ప్రహరీ గోడ నిర్మాణం చేయిస్తా

**టిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి జూన్ 21 ప్రజా జ్యోతి:**
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారంవరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోగ్రామస్తుల వినతి మేరకు ముత్యాలమ్మ గుడికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రహరీ గోడ, గ్రౌండ్ లో సీసీ పనులను చేయిస్తా అని హామీ ఇచ్చి, కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, గ్రామ పార్టీ ఇంచార్జి గాదె రవీందర్ రెడ్డి,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్ స్థానిక నాయకులు అయిన పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్,మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, దేవస్థానం మాజీ డైరెక్టర్ చిన్నల యాకయ్య, పార్టీ ముఖ్య నాయకులు ఐత కుమార్, అక్బర్, కాస్రబోయిన రాజు, కాస్రబోయిన కుమారస్వామి ఎనగందుల యాదగిరి, పిరని వెంకన్న, చిన్నల యాదగిరి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, బండారి అశోక్, డిష్ అశోక్, మైస వెంకటేశం, యూసుఫ్, ఐత రవి, చందు లక్ష్మన్,కాంతుల జంపి, ఉబ్బని కిషోర్, పిరని రాజు, పిరని రవీందర్,పిల్లి భాస్కర్, గారే కుమార్, గారే ఎల్లయ్య, గారే విష్ణు, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

**రాయపర్తి జూన్ 21, ప్రజా జ్యోతిః**
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడు గ్రామంలోనిరుపేద కుటుంబలకు చెందిన ఎండీ మహ్మద్, మరియు సుతరి పాపయ్య ఇటీవల వివిధ అనారోగ్య సమస్యలతో బాధ పడుతుండగా వారిని పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజు నాయక్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, కత్ర రవీందర్ రెడ్డి, దోకుడు దేవేందర్, గాదె రవీందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చిలువేరు సాయి గౌడ్,



చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, జీవన్, ఐత రవి, జాటోత్ అనిల్, ఐత జంపి, పిరని రాజు, ప్రవీణ్స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు మాజీ ఎంపీటీసీ బండి రాజబాబు,పార్టీ ముఖ్య నాయకులు కుల్ల వెంకన్న, కృష్ణ రావు, మంగిశెట్టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# చక్ర తండాలో పలువురి కుటుంబాలను పరామర్శలు

**రాయపర్తి జూన్ 21 ప్రజా జ్యోతిః**
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారంబాధిత కుటుంబలకు అండగా ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శ, మనోధైర్యం కల్పించి ఆర్థిక సహాయం.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామం చక్రు తండా లో శనివారంఇటీవల వివిధ అనారోగ్య కారణలతో హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న, మరియు ఇటీవల మరణించిన పలు బాధిత కుటుంబలనుబాధవత్ బైచ్యా, బాధవత్ పులిసింగ్ గుగులోత్ యాకన్న,గుగులోత్ జీన్యయ్యగుగులోత్ హరిచంద్రుగుగులోత్ శాంతమ్మ కుటుంబలను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,



మండల పార్టీ నాయకులు గబ్బేట యాకయ్య, గబ్బేట కొమురయ్య, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, బొమ్మినేని సురేందర్, లక్ష్మన్స్థానిక నాయకులు అయిన చందు నాయక్, గుగులోత్ శ్రీనివాస్, బానోత్ రాజేందర్, బానోత్ లాలు ప్రసాద్, బానోత్ సంతోష్, బానోత్ హన్మంత్, గుగులోత్ దామ, గుగులోత్ సామ, తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం కేజీబివీలో అంతర్జాతీయ యోగ దినోత్సవం

**బయ్యారం,,జూన్ 21. ప్రజా జ్యోతిః**
తెలంగాణ ప్రభుత్వం, డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ ఆదేశానుసారం, ప్రభుత్వయునానివైద్యాశాల,(ఆయుష్మన్ఆరోగ్యమందిర్)బయ్యార ం,మహబూబాద్ జిల్లా వైద్యులు శంకర్ అధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దేను పురస్కరించుకొని బయ్యారం మండలం జగ్గు తండ లో గల కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కేజీబీవీ ఎస్ఓ నీలిమా,యోగ టీచర్ పావని,నవీన్,ఫార్మసిస్ట్ అశోక్, ఎమ్ఎన్ఓ.మోహన్కుమార్,మండలకాంగ్రెస్నాయకులు,తదితరు




లు పాల్గొని విజయవంతంగా చేశారు.

# యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం

**-బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు చంద్రమౌళి(సి.యం)**

**సంగెం,జూన్21(ప్రజాజ్యోతి):**
యోగా సాధన ద్వారా ఆరోగ్యంతో పాటు ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని బీజేపీ సంగెం మండల అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి(సి.యం)అన్నారు.శనివారం రోజున మండలంలోని గంగపుత్ర కమిటీ హాల్ ఆవరణలో బిజెపి సంగెం మండల అధ్యక్షులు చంద్రమౌళి(సి.యం) ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి



మండల ప్రధాన కార్యదర్శులు పైండ్ల శ్యామ్ గుండేటి పవన్ సాయి నరహరి సమ్మిరెడ్డి గొర్ల కాపర్ల సంఘం కన్వీనర్ జక్క చేరాలు యాదవ్ నాలం చంద్రశేఖర్ గౌడ్ భూత్ అధ్యక్షులు దాసరి నరేష్ బెజ్జంకి రాజు స్వాగత్ హనుమకొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అభ్యాస స్కూల్ లో ఘనంగా యోగా డే



**వరంగల్ సిటీ, జూన్ 21(ప్రజాజ్యోతి):**
అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నగరంలోని రంగశాయిపేట గణేష్ నగర్ లో గల అభ్యాస హైస్కూల్లో శనివారం యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ అఖిల్ ఉల్లా బేగ్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా సాధన చేయడం వల్ల మనిషి ఆరోగ్యంగా ఉంటాడని పేర్కొన్నారు. మనం జీవితంలో ఏది సాధించాలన్న ఆరోగ్యంగా ఉండాలని, అందుకు యోగ దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల సూచన మేరకు పాఠశాలలో యోగా తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ మండల శిరీష మాట్లాడుతూ యోగ వలన విద్యార్థులలో జ్ఞాపక శక్తి, ఐ క్యూ లెవల్ పెరిగి అనుకున్న గోల్ సాధించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా యోగాసనాలు వేసిన విద్యార్థులను, పిఈటీ రబ్బానీ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కోల రాము, ప్రియాంక, రజినీ, భారతి, సృజన, సౌమ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ మోటార్ అందజేత



**మహాముత్తారం,జూన్ 21. ప్రజాజ్యోతిః**
యమనపల్లి ప్రాథమిక పాఠశాలలోని బోర్ వాటర్ మోటరును ఇటీవలే దొంగలు దొంగిలించారు.పాఠశాలలు తిరిగి ప్రారంభం కావడంతో నీళ్ళు త్రాగడానికి పిల్లలు ఇబ్బంది పడ్డారు.విషయం తెలుసుకున్న సామాజిక సేవ యూత్ సభ్యులు శనివారం పాఠశాలకు మోటార్ అందజేశారు.సమస్యను గుర్తించి మోటార్ అందజేసిన సామాజిక సేవ యూత్ సభ్యులను పాఠశాల బృందం సన్మానించారు.పాఠశాలకు మోటార్ అందజేసిన సామాజిక సేవ యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సామజిక సేవ యూత్ సభ్యులు రత్నం లక్ష్మణస్వామి జనగాం రాజారాం రత్నం రఘు జాడి తరుణ్ మంజునాథ్ విష్ణు రవి కృష్ణ లక్కి రాజ్ పాల్గొన్నారు.

## ఆరోగ్య వంతమైన జీవనం కోసం యోగ సాధన చేయాలి

**ఎస్ఐ ముత్యం రాజేందర్**

**రాయపర్తి,ప్రజా జ్యోతిః**ఆరోగ్య వంతమైనా జీవనం కోసం ప్రతి ఒక్కరు యోగాభ్యసం చేయాలనీ ఎస్ఐ ముత్యం రాజేందర్ అన్నారు. శనివారం ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల లో సన్నూరు ఆయుష్ డాక్టర్ గజవెల్లి ఉషారాణి



ఆధ్వర్యంలో జరిగిన యోగ వేడుకలలో ముఖ్య అతిథిగా ఎస్ఐ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనువును,మనసును ఏకం చేసేది యోగ సాధన అన్నారు.యోగతో సంపూర్ణ ఆరోగ్యం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సరిత,వైస్ ప్రిన్సిపాల్ లీలా,ఫార్మశిస్ట్ శ్రీలక్ష్మీ,యోగ ట్రైనర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపల్లి మండల కేంద్రం లో మరియు మోడల్ స్కూల్ లో ఘనంగా ంతర్జాతీయ యోగా దినోత్సవం

**రఘునాథపల్లి, జూన్ 21 ( ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రఘునాథపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. స్థానిక మోడల్ స్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయులు మారపాక రాజయ్య వాసుదేవ్ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఊడుగుల రమేష్ హాజరై మాట్లాడుతూ.యోగా దినోత్సవం, జూన్ 21 భారత దేశం గర్వించదగ్గ రోజు అని, యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత ప్రధాని మోదీకే దక్కిందన్నారు. నేడు యోగాను ప్రపంచమంతా ఆచరిస్తుండడంతో భారతదేశం విశ్వ గురువుగా నిలిచిందని అన్నారు.మానసిక, శారీరక, ప్రశాంతత కోసం ప్రతీ ఒక్కరు యోగాను ఆచరించి భారత నవ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపినిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు, సీనియర్ నాయకులు కల్వగూరి ప్రభాకర్, వల్లాల ఉపేందర్,



సాయి రెడ్డి.విజయ భాస్కర్ రెడ్డి,పడకంటి రవీందర్,వల్లపు తిరుమల్ ప్రసాద్, కట్ల సదానందం,మండల ప్రధాన కార్యదర్శులు ఉడుత రంజిత్ యాదవ్,తుమ్మలపల్లి సోమేశ్వర్, ఉపాధ్యక్షులు నీలారపు వనేష్, దైతల రంజిత్ కుమార్, బూత్ అధ్యక్షులు సుధాకర్, నరేందర్, హరికృష్ణ,రాకేష్, మహేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మనిషి జీవితానికి యోగ ఎంతో అవసరం

### కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె. అశోక్ రెడ్డి

**హసన్ పర్తి, జూన్-21(ప్రజాజ్యోతి):** మానవ దైనందిన జీవితంలో యోగ ఎంతో అవసరమని వరంగల్ కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె. అశోక్ రెడ్డి అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వరంగల్ కిట్స్ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు వివిధ యోగా ఆసనాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కిట్స్ ప్రిన్సిపాల్ కె.అశోక్ రెడ్డి మాట్లాడుతూ యోగా వల్ల మానవ శరీరంలో శక్తి, సమతుల్యత, వశ్యత పెరుగుతాయన్నారు. మానవ ఆరోగ్యాన్ని కాపాడేందుకు మన దైనందిన జీవితంలో సమతుల్యతను నెలకొల్పడమే యోగా ప్రాముఖ్యత. యోగా శ్వాస,ఆసనాలతో ముడిపడి ఉంటుందన్నారు. ఇది వెన్నునొప్పి ఉపశమనంతో సహాయపడుతుందని, ఆర్థరైటిస్ లక్షణాలను తగ్గించగలదని, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, ఒత్తిడిని తగ్గించుకోవడం, చిరునవ్వుతో తాము శరీరాన్ని గౌరవించడం



ద్వారా విద్యార్థులు శాంతిని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి,ప్రొఫెసర్ రమేష్ రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పిఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరా చారి, సిబ్బంది, 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా పొదుపు సంఘాలు సమర్థవంతమైన నాయకత్వంతో పనిచేయాలి

### -జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎం.అనిల్ కుమార్



**హసన్ పర్తి, జూన్-21(ప్రజాజ్యోతి):** మహిళా పొదుపు సంఘాల్లో పని చేసే నాయకులు సమర్థవంతమైన నాయకత్వంతో పనిచేయాలని డిఆర్డిఏ, సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎం.అనిల్ కుమార్ అన్నారు. శనివారం హసన్ పర్తి మండల కేంద్రంలోని శాంతి మండల సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య పరిధిలోని గ్రామ సంఘాల పతాధికారుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిపిఎం అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామ సంఘ పతాధికారులు తమ విధులు, బాధ్యతలను సమర్థవంతంగా పాటిస్తూ గ్రామ సంఘాల పటిష్టతకు కృషి చేయాలని అన్నారు. పాలకవర్గ తీర్మానాలకు లోబడి బ్యాంక్ ఖాతా నిర్వహణకు చెక్కుల పై సంతకాలు చేయాలన్నారు. సంస్థ వ్యాపార పరిపాలన నియమాలను రూపొందించి పాలకవర్గ ఆమోదం చేయాలన్నారు. సంస్థ తరపున అన్ని న్యాయపరమైన పత్రాలపై గ్రామ సంఘ పతాధికారులు సంతకాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐబి ఏపిఎం కోటి, ఏపిఎం ప్రభాకర్, సీసీలు అనురాధ, అరుణ, సదానందం మండల సమాఖ్య సిబ్బంది సవిత, సరిత, శిక్షణ సీఆర్పీలు , మండలంలోని అన్ని గ్రామ సంఘాల పతాధికారులు పాల్గొన్నారు.

# ఎడ్లను దొంగలిచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు

### పోలీస్ స్టేషన్లో బాధితుడి ఫిర్యాదు,

**శాయంపేట జూన్ 21 ప్రజాజ్యోతి:** ఎడ్లను దొంగలించిన గుర్తుతెలియని వ్యక్తులు ఈ ఘటన మండలంలోని గోవిందపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోవిందపూర్ గ్రామానికి చెందిన మాంధాటి కుమారస్వామి తనకు ఉన్న రెండు ఎడ్లను ఈనెల 18 రాత్రి 7 గంటల సమయంలో తన ఇంటికి దగ్గరలో గల తన వ్యవసాయ పొలం వద్ద వాటిని కట్టేసి వెళ్ళాడు, తెల్లారి వచ్చి చూసేసరికి ఎడ్లు లేకపోవడంతో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించి ఉంటారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ కృష్ణమోహన్ తెలిపారు. ఎడ్ల విలువ లక్ష పదివేలు ఉంటుందని తెలిపారు.

# పురుగుమందు తాగి యువకుడు మృతి



**వెంకటాపురం,జూన్ 21 (ప్రజాజ్యోతి) :** గుర్తుతెలియని పురుగుల మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఎదిర గ్రామంలో చోటుచేసుకుంది.స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపిన వివరాలు ఇలా..కారం పవన్ కళ్యాణ్,తండ్రి ముత్తయ్య,వయస్సు(26)అను అతడు గత రెండు సంవత్సరాలుగా మద్యానికి బానిసై ఇంటి బాధ్యతలు పట్టించుకోకుండా తిరుగుతున్న క్రమంలో అతని భార్య కారం గౌరీదేవి,తన తండ్రి కారం ముత్తయ్యలు మద్యం తాగవద్దని ఎంత చెప్పినప్పటికీ వినకుండా మద్యం తాగుతుండే వాడని,ఈ క్రమంలో శనివారం 11:30 గంటల సమయంలో మద్యం తాగి ఇంటికి వచ్చి తాను మద్యం తాగడానికి డబ్బులు కావాలని తన భార్యని అడుగగా,ఆమె తన భర్త ఇక మారడని తన పుట్టింటికి వెళ్లిపోవడంతో తాగిన మైకంలో మనస్థాపం చెంది ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగి వాంతులు చేసుకుంటుండగా అతని అన్న కారం వెంకట నరసయ్య చూసి మృతుడిని చికిత్స కోసం మొదట ఎదిర ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లి అక్కడ నుండి వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడని మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్సై తెలిపారు.

# ఘనంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పెళ్లిరోజు వేడుకలు

**వరంగల్ సిటీ,జూన్ 21(ప్రజాజ్యోతి):** రాజ్యసభ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర



వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం రవిచంద్ర యూత్ వింగ్ ఆధ్వర్యంలో ఓరుగల్లు భద్రకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు నాగరాజ్ శర్మ, అరవింద్ శర్మ ఆధ్వర్యంలో రవిచంద్ర విజయలక్ష్మి గోత్రనామాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద ఆశీర్వచనం తో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో సుమారు 1000 మంది భక్తులకు అన్నదాన ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వద్దిరాజు రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు వీణవంక కిరణ్ కుమార్, యూత్ వింగ్ సభ్యులు సిరిమల్ల కిరణ్, ఏరుకొండ వినయ్, నాగపురి రమేష్ గౌడ్, నానావరపు సందీప్, వడ్లకొండ శ్రీకర్ గౌడ్, మహేష్, శివాజీ, శ్రవణ్, ఆరెల్లి సుభాష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**చెన్నారావుపేట జూన్ 21 (ప్రజాజ్యోతి):** ప్రాదమికోన్నతపాఠశాల



ఎల్లయగూడెం%శ్% నందు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం – 2025 వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా హెడ్మాస్టర్ అంగోత్ భద్రయ్య ఆధ్వర్యంలో జరిగినకార్యక్రమం లో ఉపాధ్యాయులు టీవీ సత్యనారాయణ గంటన్నర పాటు విద్యార్థులచే వివిధ రకాల యోగ ఆసనాలు, ప్రాణాయామ, మొదలైన కృత్యాలు చేయించడం జరిగింది.ఈ యోగా కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టీ యాకయ్య బి రాజు ఎన్ న్ పావని ఏ స్వామి, బి విష్ణు ఏ అక్షయ బి వనిత గ్రామ పంచాయతీ కార్యదర్శి అవినాష్ సిబ్బంది తదితరులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు వేశారు.అనంతరంవిద్యార్థులకుస్నాక్స్గా అరటిపండ్లు పంపిణీచేయడం జరిగింది.

# ప్రభుత్వ భూమిని కబ్జా నుండి కాపాడాలి, తహసీల్దార్ కి మెమొరాండం

**శాయంపేట జూన్ 21 ప్రజా జ్యోతి :** కాట్రపల్లి లోని ప్రభుత్వ భూమిని కబ్జా కాకుండా చూడాలని ఆ గ్రామ ప్రజలు డిప్యూటీ తాసిల్దార్ ప్రభావతికి మెమరాండం అందించారు. వివరాల్లోకి వెళితే మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గత 20 సంవత్సరాల క్రితం ఇందిరమ్మ గృహ నిర్మాణం కొరకు అప్పటి ప్రభుత్వం కాట్రపల్లి రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 302.303 లలో సుమారు 3 ఎకరాల 2 గుంటల భూమిని నిరుపేదల కొరకు 92 మంది కి కేటాయించి ఇండ్లు మంజూరు చేశారు అని,ఈ ప్రభుత్వ భూమిని అప్పటి నుండి హద్దులు పెట్టక పోవడం తో కాలిగా ఉన్న ఇట్టి భూమిని కొందరు ఆక్రమించుటకు ప్రయత్నాలు చేస్తున్నారు. కావున ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని ప్రభుత్వ భూమిని అక్రమాదారుల నుండి కాపాడాలని గ్రామప్రజలు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ



సర్పంచ్ మందపల్లి భాస్కర్,ఒంటిరు వణమ్మ వీరాస్వామి, మాజీ ఎంపీటీసీ అనిఫా గౌస్, జీడీమట్ల శంకర్, పెరుమాండ్ల చేరాలు, పోలు అశోక్, బొమ్మకంటి శాంతికుమార్ సంఘాల మధు సంఘాల రమేష్ సంఘాల ఎలీషా రేణుకుంట్ల అశోక్ సంఘాల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు సాధ్యం

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

**శాయంపేట జూన్ 21 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు పేదవాడి సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. భూపాల పల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం మండలంలోని మైలారం,హుస్సేన్ పల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ లు నిర్మిస్తామని పేదోడిని మోసం చేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయంలోనే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మళ్లీ పేదవారికోసం ఇళ్లు నిర్మిస్తున్నామని అన్నారు. అలాగే లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం కోసం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుకను సంబధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద ఇసుక టోకెన్లు తీసుకుని



వినియోగించుకోవాలని సూచించారు. విడతల వారిగా అర్హులందరికీ ఇళ్లు నిర్మిస్తామని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మసికే కుమార్, లడే రాజ్ కుమార్, గుండేకారి రాజేందర్, రాజు, లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గురుకుల డిగ్రీ కళాశాలలో ఘనంగా యోగా డే

## - ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్

**వరంగల్ సిటీ, జూన్ 21(ప్రజాజ్యోతి):** నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేట ఆర్టీఏ జంక్షన్ బైపాస్ రోడ్ లో గల వరంగల్ తూర్పు సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక 42 వడివిజన్ కార్పోరేటర్ గుండు చందన పూర్ణచందర్ ముఖ్య అతిథిగా హాజరై అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి వివిధ ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ యోగా వల్ల ఉపయోగాలు వివరిస్తూ విద్యార్థులు, అధ్యాపకులు, ఎవరైనా మానసిక ఒత్తిడి నుండి దూరం కావాలంటే యోగ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ఖిలావరంగల్ లో కలెక్టర్ సత్యశారద సమక్షంలో నిర్వహించిన



యోగా కార్యక్రమాలలో భాగంగా నేర్పు కనబరచిన విద్యార్థులకు యోగా గురువు ప్రేమలత ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, విద్యార్థులు పాల్గొన్నారు. మరియు డిగ్రీ ప్రవేశానికి తప్పునిసరియైన ఆన్ లైన్ దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియని ప్రిన్సిపల్స్ కోరిక మేరకు ఈ నెల25 వరకు పొడిగించారనీ విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ, అడ్మిషన్ల కొరకు 7995010683, 7702676584 గల నంబర్ లలో సంప్రదించవలసిందిగా ప్రిన్సిపాల్ తెలిపారు.

# గణపురం పిహెచ్ సిలో ఘనంగా యోగా దినోత్సవం

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 21:** గణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష ఆధ్వర్యంలో యోగా డే నిర్వహించారు. నిత్య జీవితంలో యోగా ను ఒక అలవాటు గా చేసుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్మద సూపర్వైజర్ రాజేశ్వరి, సరిత సుప్రజ, శ్రీనివాస్, వేణు శ్రీలత వినోద, ఏఎన్ఎం లు ఆశాలు పాల్గొన్నారు.



# డయేరియా నివారణకు కృషి చేయాలి

## వైద్యాధికారి డాక్టర్ సరోజ



**చెన్నారావుపేట జూన్ 21( ప్రజా జ్యోతి):** వర్షాకాలం ఆరంభంలో వచ్చే డయేరియా నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. స్టాప్ డయేరియా అవగాహన ర్యాలీలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 16 నుండి జులై 31 వరకు వర్షాకాలం ఆరంభంలో చిన్న పిల్లలు పెద్దలు డయేరియా బారిన పడే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాచి వాడపోసిన త్రాగు నీరు త్రాగాలని, వేడి ఆహార తీసుకోవాలని, వాంతులు విరేచనాలు అయితే వెంటనే ప్రభుత్వ దావఖానలో సంప్రదించాలని అన్నారు. వ్యాధి బారిన పడిన వారికి తరచుగా ఓఆర్ఎస్ ద్రావణం తాగించాలని, జింక్ ఇవ్వడం వలన వ్యాధి నుండి త్వరగా కోలుకుంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకధికారి బాలకృష్ణ, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రొబెల్ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 21:** మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ పాఠశాలలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ధ్యానం, యోగా ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ యోగా చేయడం వల్ల మనసు ఉల్లాసంగా ఉంటుందని ఆసనాలు వేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుందని ప్రతిరోజు విద్యార్థులు తల్లిదండ్రులు తప్పక యోగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాదల్ల యాదగిరి గౌడ్, పబ్బ శంకర్ గౌడ్, సుంకరి జగన్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మట్టి టిప్పర్లను సీజ్ చేసిన ఎమ్మార్వో



**భీమదేవరపల్లి జూన్ 21 ప్రజా జ్యోతి....** అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లను తనిఖీ చేసి పట్టుకున్న భీమదేవరపల్లి తహసిల్దార్ రాజేష్. శనివారం మండలంలోని ముస్తఫాపూర్ గ్రామ శివారులో ఓ కంపెనీకి చెందిన వారు గత కొన్ని రోజులుగా అక్రమ మట్టి తవ్వకాలు చేపట్టారు. టిప్పర్లతో మట్టిని యధేచ్చగా తరలిస్తున్నారు. రెవెన్యూ అధికారులు తనిఖీ చేయగా రెండు మట్టి టిప్పర్లను పట్టుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనుమతులు లేకుండా ఎవరైనా మట్టి తవ్వకాలు చేపట్టిన, రవాణా చేసిన చర్యలు తప్పవని ఎమ్మార్వో రాజేష్ హెచ్చరించారు.

# ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో శిలాఫలకం కూల్చివేత

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు -దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 21:** మండల కేంద్రంలోని దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో గణప సముద్రం సరస్సు కట్టపై ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈనెల 5న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా సరస్సు సుందరీకరణ కోసం పర్యాటకశాఖ ఆధ్వర్యంలో సాస్కి పథకంలో భాగంగా శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. కేవలం 15 రోజుల్లోనే శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ విషయమై సంబంధిత పర్యటక శాఖ అధికారులు గణపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ ధ్వంసం చేసిన శిలాఫలకాన్ని పరిశీలించి విచారణ ప్రారంభించారు. శిలాఫలకం ధ్వంసం విషయం మండల కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. శిలాఫలకం ధ్వంసం విషయమై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా ఎస్పీతో మాట్లాడినట్లు సమాచారం.



# ఎంజీఎం పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 21:** చెల్పూర్ లోని ఎంజీఎం పాఠశాల లో శనివారం ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యోగాతో లభించే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్య ప్రయోజనాలను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరుపుకుంటారు. ఇందులో భాగంగా పాఠశాల పి.ఇ.టి రమేష్, పి.ఈ.టి టీచర్ యోగా శిక్షకురాలు బానోతు రజిత ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు యోగా విశిష్టతను తెలిపారు. ప్రాణాయామం, ఉఛ్వాస నిశ్వాస , ఆసనాలు యోగా క్రియలు విద్యార్థులచే చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గ్యాధంగి సతీష్ డైరెక్టర్లు గ్యాధంగి తిరుపతి, గ్యాధంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్ తో పాటు పి.ఇ.టి లు రమేష్,రజిత తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నూతన చట్టం రెవెన్యూ సదస్సుల గడువు పొడిగించాలి

**అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి**

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 21:** నూతన చట్టం రెవెన్యూ సదస్సుల గడువు పొడిగించాలని అంబేద్కర్ యువజన సంఘం గణపురం మండలం అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి కి శనివారం వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి లో ప్రజలు రైతులు తమ భూముల పట్టాలు చేయించడానికి అవకాశంగా దరఖాస్తులు



చేసుకుంటున్నారని ఇంకా చాలామంది దరఖాస్తు చేసుకునే వారు ఉన్నారని వారికి అవకాశం కల్పించేందుకు గడువు జూలై 10 వరకు గడువు పెంచాలని పేద ప్రజలు రైతుల పక్షాన జిల్లా కలెక్టర్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మామిడి శెట్టి రవీందర్ దూడపాక శ్రీనివాస్ మేడిపల్లి నవీన్ బండి శ్రీనివాస్ ఇంజపెల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రామేశ్వరంలో ధర్మ రావు పేట శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి





**గణపురం ప్రజాజ్యోతి జూన్ 21:** మండలంలోనిధర్మారావుపేట శ్రీ ఉమా మహేశ్వర సేవా సమితి సభ్యులు తమిళనాడు రాష్ట్రం లోని ప్రసిద్ధి గాంచిన పరమ పవిత్ర మైన రామేశ్వర క్షేత్ర విహార యాత్రలో శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి సభ్యులు ప్రతి సంవత్సరం దేశం నలుమూలల దేవాలయాలు సందర్శించడం జరుగుతుంది.అందులో భాగంగా ఈ సంవత్సరం దక్షిణ భారత దేశం పుణ్యక్షేత్రాలు అనంత పద్మనాభ స్వామి మధుర మీనాక్షీ శ్రీరంగం తిరుచనూరు కన్యాకుమారి జంబూకేశ్వర్ తాంజావూర్ లాంటి దేవాలయాలు దర్శించినట్లుగా సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.ఈ యాత్రలో ఆకుల రవీందర్ దామోదర్ బెనికి రాజు సింగం రాజవీరు పనికెలా శివకృష్ణ మొగిలి బండి రాజు ఆకుల సుజాత స్వర్ణలత లావణ్య సులోచన సారలక్ష్మి బెనికి స్వాతి వసంత అన్నపూర్ణ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవజాతికి యోగ ఎంతో అవసరం

**శాయంపేట జూన్ 21 ప్రజా జ్యోతి:** అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని





పురస్కరించుకొని శాయంపేట లోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో మరియు పెద్ద కోడెపాక గ్రామంలోని శ్రీ వేద పాఠశాలలో యోగ దినోత్సవాన్ని పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ రోజుల్లో మానవజాతికి యోగ ఎంతో అవసరమని ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుంచి బయటపడి ప్రశాంత లభిస్తుందని అన్నారు. విద్యార్థులు ఉదయం, సాయంత్రం యోగ తప్పనిసరిగా చేయాలని అన్నారు. యోగ శ్వాస ఆసనాలతో ముడిపడి ఉంటుందన్నారు. యోగ చేయడం వల్ల వెన్నునొప్పి ఉపశమనం పొందవచ్చు అన్నారు. ఆర్థరైటిస్ లక్షణాలను తగ్గించ కలదని గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని ఒత్తిడిని తగ్గించడంలో చిరునవ్వుతో తాము శరీరాన్ని గౌరవించడం ద్వారా విద్యార్థులు శాంతిని పొందవచ్చు అన్నారు. దీంతో విద్యార్థులు వివిధ ఆసనాలను ప్రదర్శించి యోగ యొక్క ప్రాముఖ్యతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

**ఇందుకు యోగ ఎంతగానో ఉపయోగపడుతుంది**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 21 (ప్రజాజ్యోతి) :** ఆరోగ్యమే మహాభాగ్యం అని ఇందుకు యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని, జిల్లా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనీ యోగాను ప్రతీ ఒక్కరు అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక ధర్మకంచ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ చేతన్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ఇందుకోసం యోగ ఎంతగానో దోహదపడుతుందన్నారు. జిల్లా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని యోగ ను ప్రతీ ఒక్కరు అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని శనివారం జిల్లా స్థాయిలోనే కాక మండల స్థాయిలో వివిధ ప్రదేశాల్లో పాఠశాలల్లో, కార్యాలయల్లో కూడా నిర్వహించామన్నారు. నిత్యజీవితంలో ప్రతీ ఒక్కరు విధిగా యోగ ను అలవాటు చేసుకోవాలని దానివల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు రావన్నారు. యోగ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని యోగ ఆసనాలు చేయడం వల్ల ఒత్తిడి తగ్గి ఏకాగ్రత, రోగనిరోధక శక్తి కూడా పెంచుతుందన్నారు. అనేక శారీరక,ఆరోగ్య ప్రయోజనాలను అందించే యోగ అందరి జీవితం లో ఒక భాగం కావాలన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో ఏదైనా సాధించవచ్చని వయస్సు తో సంబంధం లేకుండ ప్రతీ ఒక్కరు యోగ కోసం రోజులో కొంత సమయం కేటాయించాలిసిన అవసరం తప్పకుండ ఉండన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, విద్యార్థులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్దెర డబ్బులు ఇవ్వకపోవడంతో మహిళపై దాడి

**శాయంపేట జూన్ 21:**

ప్రజా జ్యోతి : ఉద్దెర డబ్బుల విషయంలో మహిళపై దాడి చేసిన ఘటన పత్తిపాక గ్రామంలో చోటుచేసుకుంది. సీఐ రంజిత్ రావు తెలిపిన వివరాల ప్రకారం పత్తిపాక గ్రామానికి చెందిన చిట్టి రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ప్లైవుడ్ షాప్ లో 1లక్ష, 59 వేల ప్లైవుడ్ సామాను ఉద్దెర తీసుకున్నాడు. ఈ డబ్బులను అడగడానికి అన్నవేని పాపయ్య మరి కొంతమంది చిట్టిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ఇంటికి వెళ్లగా, వారి ఇంటి వద్ద వారి భార్య అయిన చిట్టిరెడ్డి వాణి ఒంటరిగా ఉండగా అనుమతి లేకుండా ఇంట్లోకి చొరబడి వాణిని నానా బూతులు తిడుతూ చేతితో గుద్దారు. డబ్బులు కట్టాలి లేకపోతే చంపుతామని బెదిరించారు. ఈ మేరకు చిట్టిరెడ్డి వాణి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అన్నవేని పాపయ్యతో పాటు మరి కొంతమందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ములుగులో ఘనంగా అంతర్జాతీయ యోగా వేడుకలు

**- హార్ట్ ఫుల్ నెస్ సంస్థ, బిజెపి ములుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ**




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆంథోనీస్ స్కూల్లో భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా శాఖ,హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హార్ట్ ఫుల్ నెస్ శ్రీ రామచంద్ర మిషన్ సంస్థ శిక్షకురాలు ఒద్నాల మాధవి హాజరై ఈ అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి యోగ సాధన ధ్యానం చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..యోగ ధ్యానం ప్రతి ఒక్కరికి నిత్య జీవితంలో అవసరమని, ప్రతిరోజు ఉదయం వేళలో కొంత సమయాన్ని కేటాయిస్తూ యోగా కార్యక్రమాలు నిర్వహించాలని,యోగ చేయడం వలన పలు రకాల వ్యాధులు రావని, ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు.యోగ చేయడం వలన వారి ఆయుష్షు పెరగడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం హాజరై యోగా ప్రాముఖ్యతను వివరించారు.యోగ మనిషి శరీరానికి ఆరోగ్యాన్ని, మనస్సుకు శాంతిని, ఆధ్యాత్మికంగా ఎదుగుదలకు మార్గదర్శకం. భారతీయ సంస్కృతిలో యోగాకు ఉన్న ప్రాధాన్యం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకరావడానికి కృషి చేశాడని అన్నారు.ఈ సందర్భంగా హార్ట్ ఫుల్ నెస్ సంస్థకు సంబంధించిన శిక్షకులు ఒద్నాల శ్రీనివాస్, పడమటింటి నగేష్, అభ్యాసకులు మాకుల సంతోష్,కృష్ణ,సంగ రంజిత్, కుమార్,యోగా డే జిల్లా కన్వీనర్గాదం కుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతలపూడిభాస్కర్ రెడ్డి,ఎస్టీ మోర్చా ప్రదాన కార్యదర్శి కొత్త సురేందర్, గుగులోతు స్వరూప,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవింద్రాచారి, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్,రవి రెడ్డి,ములుగు మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శులు రాజ్ కుమార్, పవన్,హేమాద్రి,శ్రీహరి, పలువురు బిజెపి నాయకులు కార్యకర్త లు, విద్యార్థులు,ప్రజలు పాల్గొని యోగా ఆసనాలు ప్రదర్శించారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**కొనరావుపేట: జూన్.21(ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని బిజెపి మండల శాఖ అధ్యక్షులు మిర్యాలకార్ బాలాజీ ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం నిర్వహించారు యోగ అనేది కేవలం వ్యాయామం కాదని అది మనస్సు శరీరం మరియు ఆత్మలకు ఏకం చేసే ఒక ప్రాచీన సాధన అని శారీరక ఆరోగ్యాన్ని మానసిక ప్రశాంతతను ఆధ్యాత్మిక వికాసాన్ని పెంపొందిస్తుందని అన్నారు.

# షెడ్యూల్ ప్రాంత నిబంధనలు ఇందిరమ్మ ఇళ్లకు పాటించాలి

**- తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్**



**కొత్తగూడ జూన్ 21 ప్రజా జ్యోతి :**
కొత్తగూడ : భారత రాజ్యాంగంలోని 5 వ షెడ్యూల్ అనుసరించి ప్రత్యేకమైన చట్టాలు, హక్కులు కలిగి ఉండి భూ బాధల యి%శీ%పు నిషేధ చట్టం, 1/70 చట్టలకి వ్యతిరేకంగా ఇందిరామ్మా ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ఏజెన్సీ చట్టలకు విరుద్ధం అని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి “తుడుం దెబ్బ “ మండల అధ్యక్షులు పూనేం సందీప్ అధ్యక్షత నిర్వహించిన అత్యావసర సమావేశనికి “ తుడుం దెబ్బ” రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ పాల్గొన్ని మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంత చట్టాలను పరిగణంలో తీసుకొనీ ఏజెన్సీలో స్థిర నివాసులైన ఆదివాసులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్వాత్రంత%శీ% పూర్వం ఈ దేశానికి వలస వచ్చిన ఆర్యులు,డచ్,ప్రెంచ్, ముస్లిం - అరబ్బులు,బ్రిటిష్ వారితో తమ జాతి స్వేచ్ఛ కోసం హక్కుల కోసం సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం “జల్-జంగిల్-జమీన్ “ మా గూడెం లో - మా రాజ్యం “నినాదంతో ఎంతోమంది ఆదివాసి పోరాట యోధులు తమ జాతి కోసం రక్తం చిందించి అమరులు అవ్వడం జరిగింది. ఆదివాసుల రక్షణ కోసం బ్రిటిష్ ప్రభుత్వం షెడ్యూల్ జిల్లాల చట్టం - 1874 మరియు ఏజెన్సీ రూల్స్ - 1924 ల ను తీసుకోవడం జరిగింది. వారి పోరాట స్ఫూర్తితో భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత “రాజ్యాంగ ముసాయిదా కమిటీ” సభ్యుడైన “జైపాల్ సింగ్ ముండా”గారి కృషి వల్ల “డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్”గారు భారత రాజ్యాంగంలో 5 వ షెడ్యూల్ మరియు 6 వ షెడ్యూల్ లను రూపొందించడం జరిగింది. కాల క్రమేనా 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలోకి విచ్చలవిడిగా గిరిజనేతరులు వలసలు రావడంతో స్థానికంగా ఉండే ఆదివాసి గిరిజనులు వారి భూములను సంస్కృతి సంప్రదాయాలు హక్కులను కోల్పోవడం జరిగింది. ఇది గమనించిన అప్పటి ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంత ఆదివాసీల రక్షణ కోసం ఎల్ టి ఆర్ ( భూ బదలాయింపులు నిబంధనలు) 1959,1/70 చట్టాలను తీసుకురావడం జరిగింది. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గ్రామ పరిపాలన తీర్మానాలు అభివృద్ధి కార్యక్రమాలుకు మొ... వాటికోసం “ పేసా చట్టం-1996”ని తీసుకురావడం జరిగింది. ఈ చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంత%శీ% లో రాజకీయ అధికారాలు అదివాసిల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం “పేసా చట్టం” తీర్మాణాలు కీలకం. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో షెడ్యూల్ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలను, పేసా తీర్మానాలను పరిణాలలోకి తీసుకోకుండా అధికారులు, అధికార పార్టీ నాయకుల దగ్గర చెంచాలుగా మారి ఏజెన్సీ చట్టాలకు హాని చేస్తున్నారు. ఆదివాసీలను కేవలం ఓటు బ్యాంకు కోసం మాత్రమే వాడుకుంటూ వారి హక్కులకు చట్టాలకు హాని తలపెట్టిన రాజకీయ నాయకులకు అతి త్వరలో ఆదివాసి ప్రజలు బుద్ధి చెబుతారని ఏజెన్సీ ప్రాంతనికి హాని కలిగిస్తున్న ఆదివాసీ ప్రజా ప్రతి నిధులు ఆదివాసీ మంత్రి, ఆదివాసీ ఎం.ఎల్.ఎ లు, వారిప్రాంతానికి రక్షణ కల్పించడంలో విఫల%శీ%మయ్యారు.ఏ నిబంధన ప్రకారం ఏజెన్సీ లోకి వలస వచ్చిన గిరిజనేతరులకు “ఇందిరామ్మా ఇళ్ళు మంజూరు చేస్తున్నారో ఆదివాసీ ప్రజా ప్రతినిధులు ఆదివాసీ ప్రజలకు చెప్పాలని లేకుంటే జాతి ద్రోహులుగా మిగులు తారు అని హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంత రక్షణ కోసం పనిచేస్తున్న ఐటీడీఏ పీఓగార్లు స్పందించి ఏజెన్సీ ప్రాంతం లో “పేసా చట్టం” ధ్వారానే లబ్ది దారుల ఎంపిక జరిగేలా చర్యలు తీసుకోవాలని పేసా కమిటీల తీర్మానాల ద్వారా మాత్రమే “ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రాజీవ్ యువ వికాసం,భూ భారతి చట్టం - 2025” లో ఆదివాసులను మాత్రమే భాగం చేయాలని లేనియెడల ఆదివాసీ హక్కుల పోరాట సమితి “తుడుం దెబ్బ” దశాల వారి ఉద్యమాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు.కార్యక్రమం లో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము, మహబూబాబాద్ జిల్లా నాయకులు ఈసం నాగేశ్వర్ రావు, పూనేం సందీప్ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కొత్తగూడ, ఈసం వెంకన్న, ఎట్టి సర్వయ్య దొర పటేల్లా సంఘం, ఈసం రంగా రావు పేసా మొబలైజర్, ఈక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పెంబర్తి గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా కార్యక్రమాలు




**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 21 (ప్రజాజ్యోతి) :**
పెంబర్తిలోని మహాత్మా జ్యోతిబా పూలే మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం కళాశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ యోగాతో మానసిక ఒత్తిడిని తగ్గించడంతోపాటు, అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ఈ నెల 16 వతేదీ నుండి 21వ తేదీ వరకు కళాశాలలో మెగా యోగా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆయుష్ మెడికల్ విభాగం నుండి డా. రవీందర్ గౌడ్ నోడల్ ఆఫీసర్, డా. నిరంజని చీఫ్ మెడికల్ ఆఫీసర్ పాల్గొని, విద్యార్థులకు యోగాసనాలు, యోగ రకాల గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. డా. సాయి కుమార్ అలోపతి, హెల్త్ అసిస్టెంట్ ఆంజనేయులు విద్యార్థులచే యోగసనాలు చేయించారు. డా. ప్రవీణ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ మరియు హెల్త్ సూపెర్వైజర్ నర్సయ్య విద్యార్థులకు యోగ వలన ఒత్తిడి, అనారోగ్య సమస్యలు ఎలా అధిగమించవచ్చో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా చివరి రోజు శనివారం జనగాం వేద ఆయుర్వేదిక్ ఫౌండేషన్ ఫౌండర్ డా. అంజిరెడ్డి పాల్గొని, యోగ అనేది ఒక సైన్స్ గా అన్ని దేశాలు అంగీకరించాయని, యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పెంబర్తి పంచాయతీ సెక్రటరీ ప్రఫుల్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ ప్రోగ్రాం లో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. భాగ్యలక్ష్మి, ఏటీపీ ఇంద్ర జ్యోతి, డిడబ్ల్యూ నళినాక్షి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఉద్దెర పైసలు అడిగినందుకు ఆ వ్యక్తిపై దాడి

**శాయంపేట జూన్ 21 ప్రజా జ్యోతి :**

ఉద్దెర పైసలు అడిగినందుకు ఆ వ్యక్తిపై దాడి చేసిన ఘటన పత్తిపాక గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆరెపల్లి జంక్షన్ వద్ద ఓరుగంటి రవికుమార్ అంజన సాయి ప్లైవుడ్ షాప్ నడుపుకుంటూ ఉండేవాడు, అతని వద్ద పత్తిపాక గ్రామానికి చెందిన విజయ్ కుమార్ రెడ్డి 1,59,000 వేల రూపాయల ప్లైవుడ్ సామాను ఉద్దేరాగా తీసుకున్నాడు, ఇట్టి డబ్బుల కోసం షాపు యజమాని పత్తిపాక గ్రామంలో ఉంటున్న చిట్టి రెడ్డి విజయకుమార్ రెడ్డి ఇంటికి శనివారం వెళ్లి డబ్బులు ఇవ్వమని అడిగినందుకు, ప్లైవుడ్ షాప్ యజమానిపై చిట్టిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి మరియు కొంతమంది అతడిని బంధించి చేతులతో కొట్టి నానా బూతులు తిట్టి చంపుతానని బెదిరించినారని ప్లైవుడ్ యజమాని రవికుమార్ దరఖాస్తు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సిఐ రంజిత్ రావు తెలిపారు.

## కొండా పై పీసీసీ కి ఫిర్యాదు



**పరకాల, జూన్ 21, ప్రజా జ్యోతి.**

పరకాలనియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కలిసి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, గీసుకొండ మండల అధ్యక్షులు తుమ్మలపల్లి శ్రీనివాస్, సంగం మండల అధ్యక్షులు సొల్లుటి మాధవరెడ్డి, దామర మండల అధ్యక్షులు మన్యం ప్రకాష్ రెడ్డి, నడిగూడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా సీఎం సహాయనిధి

**మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి**

**కరీంనగర్ టౌన్,జూన్ 21,ప్రజాజ్యోతి:**



పేదవారికి సీఎం సహాయనిధి ఆపదలో అండగా నిలుస్తోందని మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ అన్నారు. శనివారం ఆదర్శనగర్ లో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆపద సమయాల్లో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని,కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందొచ్చని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు గుండు సరిత,ఆరేపల్లి రాజేశ్వరి,మొహమ్మద్ హామీదాభానులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు,

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

**కోనరావుపేట:జూన్.21(ప్రజా జ్యోతి)**

విద్యుత్ షాక్ కు గురై పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని సుద్దాల గ్రామంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే సుద్దాల గ్రామానికి చెందిన కుడుకల లింగయ్య రోజు మాదిరిగానే తన గేదెలను గ్రామ చెరువు సమీపంలో మేతకు వెళ్లగా ప్రమాదవశాత్తు కరెంటు పోల్ సపోర్ట్ వైర్ కు తగిలి గేదె విద్యుత్ షాక్కు గురైంది. రైతు గమనించే లోపే గేదె మృతి చెందడంతో బాధిత రైతు బోరున విలపించాడు సుమారు రూ.90 వేలు నష్టం జరిగిందని వాపోయాడు.నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు

## ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ముద్రబోయిన సుధాకర్

**రాయపర్తి, జూన్ 21, ప్రజా జ్యోతిః**



ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా రాయపర్తి మండల కేంద్రనికి చెందిన ముద్ర బోయిన సుధాకర్ ను నియామకం చేసినట్లు జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నియామక పత్రం శనివారం ఆయన చేతుల మీదుగా అందించారు.తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్ వారి ఆధ్వర్యంలో శనివారం సమావేశం ఏర్పాటు చేసి రాయపర్తి మండలానికి చెందిన ముద్రబోయిన సుధాకర్ ముదిరాజ్ ను జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించి నియామక పత్రం అందించడం జరిగింది. ఈ నియమాకానికి సహకరించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ కు మరియు జిల్లా ముదిరాజ్ సంఘ అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్ మరియు జిల్లా చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య ముదిరాజ్ మరియు జిల్లా ముదిరాజ్ మహాసభ కార్యవర్గానికి మరియు మండల కార్యవర్గానికి ముదిరాజ్ సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ అవకాశాన్ని ముదిరాజ్ సంఘం అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల మహాసభ అధ్యక్షులు ముద్ర బోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్ మరియు జిల్లా మత్స్య మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ చెవ్వ కాశినాదం ముదిరాజ్ పాల్గొనడం జరిగింది. వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## రచ్చబండ ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలుపై కృషి



**జమ్మికుంట, జూన్21( ప్రజాజ్యోతి):**

భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలనలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని మోత్కూలగూడెం శక్తి కేంద్రం పరిధిలోని రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా పర్యావరణ పరిరక్షణ సహ కోఆర్డినేటర్ ఆకుల రాజేందర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజల కోసం పండిత్ దీన్ దయాల్ ఆసియాలకు అనుగుణంగా ఉచిత రేషన్ బియ్యం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, విధి వ్యాపారుల కోసం ముద్ర లోన్, పర్యావరణ పరిరక్షణ కోసం హరితహారం, నిరుద్యోగుల కోసం మేకిన్ ఇండియా అనేక పథకాలను అందిస్తూ మరియు ఈ పథకాలను ప్రజలు చేరే విధంగా అందరం కృషి చేయాలని అప్పుడే వారి పరిపాలనకు స్వార్ధత ఏర్పడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు పొన్నగంటి రవికుమార్, తాటి కంటి మల్లేశం, రావుల మహిపాల్, తాటిపల్లి తిరుపతి గౌడ్, దాసరి నర్సయ్య, నాయకులు ఆకుల పోచయ్య, చేర్యాల విజయ్, దేవులపల్లి నవీన్, పొన్నగంటి సతీష్, వెంకటేశ్వర్లు, బీట్ల సంధ్య, రాజు, నరేష్, అనుమండ్ల సాంబయ్య, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట, జూన్21( ప్రజాజ్యోతి):**



జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, ఎన్ ఎస్ ఎస్ అధ్యక్షతన , ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. పట్టణానికి చెందిన యోగా గురువు కోడిగూటి మొగిలయ్య హాజరై కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి యోగ ఆసనాలను చేయించారు. వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ యోగతోనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. నిత్య జీవితంలో యోగ చేయడం వల్ల మానసికంగా, శారీరకంగా ఆరోగ్యం పొందుతామన్నారు. కాగా, ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది. అనంతరం యోగా గురువు మొగిలయ్యను కళాశాల అధ్యాపకుల సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్-ప్రిన్సిపాల్ డా. ఓదెలు కుమార్, అకాడమిక్ కో అర్డినేటర్ డా. కె. రాజేంద్రం, డా. కె.గణేష్, వి.కిరణ్ కుమార్, డా.రవి, ఎల్. రవిందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి అక్రమ లేఅవుట్ పై అధికారులు విచారణ

**జమ్మికుంట, జూన్21( ప్రజాజ్యోతి):**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 431 లో 6ఎకరాల 30 గుంటల భూమి ఉండగా ఇందులో కొందరు రాజకీయ ముసుగులో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ లేఅవుట్ ప్లాట్స్ చేసి విక్రయాలు చేస్తున్నారని జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న శనివారం ఆరోపించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబ్జాదారుల ను విచారణ జరిపి ప్రభుత్వ భూమిని భూకబ్జా దారుల నుండి కాపాడాలని కోరుతూ స్థానిక సంబంధిత అధికారులకు పిర్యాదు చేయడంతో స్పందించిన రెవెన్యూ అధికారులు శనివారం జమ్మికుంట తహాశీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యానారాయణ, సర్వేయర్ మనోజ్ రావు స్థల పరిశీలన చేసి వారం రోజుల లోపు ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 431 లో ఎంత భూమి ఉండాలో నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు సర్వే కాపీ సమర్పిస్తామని తెలియజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సొంత ఇంటి కల నెరవేరుతుంది

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి

- వీరారంలో 19 ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల్లో కలిసి శంకుస్థాపన

**మరిపెడ,జూన్21(ప్రజాజ్యోతి)**
కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ పార్టీ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా శనివారం మండలంలోని వీరారం గ్రామంలో 19 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కలిసి రఘువీరారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి సొంత ఇంటి కలను సహకారం చేయడమే కోసమే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తున్న అన్నారు. ఎన్నికల హామీలకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే పాలు పథకాలను ప్రజలకు చేరవేసిందన్నారు.అర్హులైన నిరుపేదలకు విడుదల వారిగా ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మూడు విడుదల్లో రూ. 5 లక్షల ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు హరి సింగ్,యువ



నాయకులు బుర్ర నవీన్,కొప్పుల గోపి బళ్ళెం మహేష్,బెల్లం కొమరయ్య, ఏర్పుల లింగయ్య,బుర్ర యాదగిరి, వెంకన్న, బోర గంగయ్య,రామచంద్రు, మంగీలాల్,జెట్టి రాములు,గుగ లింగమల్లు,గోగుల సైదులు,దాసరి మునేష్,గోవుల నరేష్ ఉప్పలయ్య, దుస్సా హనుమంతు,గాజుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈర్యతండా అంగన్వాడీలో అక్షరాభ్యాసం నిర్వహించిన టీచర్ మేడి సరోజన



**చెన్నారావు పేట జూన్ 21( ప్రజా జ్యోతి)**

చెన్నారావుపేట మండల కేంద్రంలోని శివారు ఈర్య తండాలో అంగన్వాడి టీచర్ మేడి సరోజన ఆధ్వర్యంలో అంగన్వాడి చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బానోతు సాయి వర్ధన్, సాయి కృష్ణ ,సాన్విక,ధరమ్ సోత రుషి కుమార్, గుగులోతు అక్షర లకు పలక బలపాలు అందించి అక్షరాలు దిద్దించడం జరిగింది.అనంతరం యోగ దినోత్సవ సందర్భంగా పిల్లలకు వారి తల్లిదండ్రులకు యోగ గురించి అవగాహన పరిచి వారి చేత ఆసనాలు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పవనకుమారి టీచర్ ఆరాధన ఏఎన్ఎం పుష్పరత ఆశ సుశీల పిల్లల తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర జీవనయానానికి యోగా ఎంతో ముఖ్యం

- నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలి - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 21 (ప్రజాజ్యోతి)**
11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య, ఆయుష్మ శాఖలు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా వేడుకలకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొని యోగా ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం "యోగా ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్" థీమ్ చేపట్టి నట్లు తెలిపారు. యోగా అనేది వ్యాయామం కాదని ,ఇది శరీరానికి ఆరోగ్యానికి,



మనసుకు ప్రశాంతతను ఇచ్చే గొప్ప మార్గమని అన్నారు. నిత్యం యోగా సాధన మానసిక ఒత్తిడిని జయించడానికి అవకాశం ఉంటుందని యోగా చేయడం దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా శారీరకంగా బలంగా, మానసికంగా నిలకడగా శక్తి వంతంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఆయుష్మ వైద్యులు డా తనూజా రాణి, డిపిఒ వీర భద్రయ్య, డిఎస్పీ సంపత్ రావు, ఈడిఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొ.జయశంకర్ విగ్రహానికి నివాళులర్పించిన శాసన మండలి డిప్యూటీ చైర్మెన్, బల్దియా కమిషనర్

**వరంగల్ సిటీ,జూన్ 21(ప్రజాజ్యోతి):**
తెలంగాణ సిద్ధాంతకర్త కీ.శే. ప్రొ.ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 14వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం హనుమకొండ లోని ఏకశిలా పార్కులో గల జయశంకర్ విగ్రహానికి తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ డా.బండా ప్రకాష్ తో కలిసి బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసనమండలి డిప్యూటీ చైర్మెన్, కమిషనర్ పార్క్ ఆవరణలో కలియ తిరిగిన నేపథ్యంలో స్థానిక వాకర్ అసోసియేషన్ సభ్యులు పార్కులో నెలకొని ఉన్న సమస్యలను



ఆయన దృష్టికి తీసుకువస్తూ పార్కులో ఉత్తరం వైపు ఉన్న ఖాళీ స్థలంలో గ్రంథాలయ ఏర్పాటుకు గతంలో హామీ ఇవ్వడం జరిగిందని, అట్టి స్థలంలో గ్రంథాలయం ఏర్పాటు చేయని క్రమంలో ఆక్రమణకు గురి అయ్యే అవకాశం ఉన్నందున తగు చర్యలు తీసుకోవాలని, పార్కులో పొడవైన చెట్ల తో గ్రీనరీ బాగుందని ఆహ్లాదాన్ని పంచేలా పూల మొక్కలను కూడా నాటాలని ఈ సందర్భంగా మండలి డిప్యూటీ చైర్మన్ కమిషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అక్రమంగా

# అరెస్టు దుర్మార్గమైన చర్య

కెటిఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 21 (ప్రజాజ్యోతి)**



ప్రభుత్వ అసమర్థత విధానాలను ప్రశ్నించే వాళ్లను అరెస్టు చేసి గొంతు నొక్కడమే ప్రజాపాలన అని కెటిఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వీసం భరత్ రెడ్డి అన్నారు.హుజురాబాద్ ఎమ్మెల్యే ప్రశ్నించే గొంతుక పాడి కౌశిక్ రెడ్డిని హైదరాబాద్ ఎయిర్పోర్ట్ లో అక్రమ అరెస్టు చెయ్యడా న్ని ఆయన తీవ్రంగా ఖండించారు.బిఆర్ఎస్ పార్టి నాయకులకు కేసులు కొత్తకాదని ప్రభుత్వన్ని హెచ్చరించారు. బేషరతుగా కౌశిక్ రెడ్డి నీ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసనకార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# బోజేర్వు ఎంపీ యుపిఏస్‌లో పేరెంట్స్ టీచర్స్ సమావేశం

**చెన్నారావుపేట జూన్ 21(ప్రజా జ్యోతి)**



చెన్నారావుపేట మండలంలోని బోజేర్వు ఎంపీ యుపిఎస్ పాఠశాల నందు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే తల్లిదండ్రుల మరియు టీచర్ల సమావేశంలో భాగంగా ఈ విద్యా సంవత్సరం మొదటి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులకు రెండు రోజుల ముందు ఆహ్వాన పత్రాలు అందించగా పిల్లల తల్లిదండ్రులు అందరూ పాల్గొని పాఠశాల విద్య మరియు పాఠశాల యొక్క అభివృద్ధి గురించి చర్చించుకుని కమిటీ వేసుకుని అనేక అంశాలను తీర్మానించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ సార్ మాట్లాడుతూ మీ యొక్క పిల్లలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి ఉపాధ్యాయులుగా మేము అహర్నిశలు కృషి చేసి ఉన్నతమైన విద్యార్థులుగా తీర్చి దిద్దుతామని వారు మరియు ఉపాధ్యాయులు అందరూ చెప్పడం జరిగింది. పిల్లల తల్లి దండ్రులు అనేక అంశాలపై ఉపాధ్యాయులను ప్రశ్నలు అడగడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్స్ మరియు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వెంకటలక్ష్మి, పేరెంట్స్ కమిటీ సభ్యులు నూకల కృష్ణ , ఇట్టబోయిన రాజు, నూకల రమేష్ ,పిండి కుమారస్వామి, బండ బోయిన రాజు ,బండి నాగరాజు ,ఇట్టబోయిన అనిల్, రాజులపాటి శ్రీలత ,ఇట్టబోయిన కోమల, మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బేగ్లూర్ గ్రామ శాఖ అధ్యక్షులుగా కొయ్యల సారయ్య

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 21 (ప్రజాజ్యోతి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బెగ్లూర్ గ్రామం లో మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీ



ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అధ్యక్షుడు గా కొయ్యాల సారయ్య, ఉపాధ్యక్షుడు గా కోయ్యాల శ్రీను, కార్యదర్శి గా మంద ముత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా కొయ్యాల రాము లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. జులై ఏడవ తేదీన అన్ని గ్రామాల్లో దండోరా జెండా ఆవిష్కరణ చేసి అన్న ఏ పిలుపు ఇచ్చిన సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొయ్యాల భాస్కర్,కొలుగురు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అక్రమించుకున్న నిరుపేద కుటుంబాలు

**తొర్రూరు, జూన్ 21 (ప్రజా జ్యోతి)**
తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక దుబ్బా తండా సమీపాన నిర్మించి ఉన్న 280 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను శనివారం సిపిఎం ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలు ఆక్రమించుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం తొర్రూరు మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యుడు మహమ్మద్ యాకూబ్ మాట్లాడుతూ దశలవారీగా అర్హులైన పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక దుబ్బ తండా వద్ద 280 ఇండ్లను నిర్మించి పేదలకు ఇండ్లు పంపిణీ చేయకుండా కాలయాపన చేసిందని విమర్శిస్తూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా పేదలకు ఇండ్లు చేయాలని పంపిణీ చేయాలని గత ఐదు రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు, వంట వార్పు వంటి నిరసన కార్యక్రమాలను చేసినా కూడా నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడంతో పేదల పట్ల వారికి చిత్తశుద్ధి లేదని తెలుపుతూ మాకు గూడు కావాలని నిరుపేదలైన మేము ఆవాసం కోసం నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్నాము, స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి



ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డిలు మాకు ఇల్లు ఇస్తారని వారిపై పూర్తి నమ్మకం విశ్వాసం ఉందని తమ బాధలను అర్థం చేసుకొని తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ డబల్ బెడ్ రూమ్లు వద్దకు చేరుకొని ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన నిరుపేదలకు నిరుపేదలకు అతి త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తామని అన్నారు.

# యోగాతో ఆయుష్షు.. సంపూర్ణ ఆరోగ్యం

**- యువత వ్యసనాలకు బానిస కావద్దు - ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ప్రతి ఒక్కరూ యోగ చేయడం వలన వారి ఆయుష్షు పెరగడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యకరంగా ఉంటారని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని డిబ్ల్యుసిడి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జీ,జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి గోపాల్ రావుతో కలిసి జ్యోతి ప్రజ్వల చేసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మానసిక,శారీరక,ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు యోగా చేయాలని సూచించారు. యువతీ యువకులు వ్యసనాలకు



బానిస కాకుండా మంచి ఆరోగ్యం కోసం యోగా చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ఉదయం వేళల్లో కొంత సమయాన్ని కేటాయిస్తూ యోగా కార్యక్రమాలు నిర్వహించాలని,యోగ చేయడం వలన పలు రకాల వ్యాధులు దరిచేరకుండానే ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు. అనంతరం యోగ ఆసనాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండలస్థాయి అధికారులు, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ లీ చంద్ర,డాక్టర్ సంధ్య(జిల్లా ఇంచార్జి)యోగ ఇన్స్ట్రక్టర్ శ్రీగురు శివ కృష్ణ,హరిత, మానస, లయ,ప్రియాంక, గిరివర్ధన్ లు తదితరులు పాల్గొన్నారు.

# యోగా భారతీయ వారసత్వ సంపద

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 21, ప్రజా జ్యోతి**
యోగా భారతీయ వారసత్వ సంపద అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండలోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో ఆయుష్, పురావస్తు, వైద్య ఆరోగ్యశాఖల ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, యోగా గురువులు, యోగా సాధకులు, ఎన్సిసి కేడేట్లు, తదితరులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో యోగాకు సంబంధించిన పలు ఆసనాలను వేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి గ్రూప్ కమాండర్ కల్నల్, వీర్ చక్ర అవార్డు గ్రహీత సచిన్ నింబాల్కర్, హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఇతర శాఖల అధికారులు, యోగా గురువులు, సాధకులు పాల్గొన్నారు.





# అధికారంలో లేమని ఎవరు అధైర్యపడవద్దు

**- స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి**

**- మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత గణేష్**

**బయ్యారం,జూన్ 21. ప్రజా జ్యోతి**



అధికారంలో లేమని అధైర్యపడవద్దని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ అన్నారు. నేటీ పరిస్థితిల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేదని ఏ ఒక్క కార్యకర్త కూడా అధైర్యపడవద్దని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని,స్థానిక సర్పంచ్,ఎంపీటీసీ, జడ్పీటీసీ ల ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడే పార్టీ విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త నుండి మొదలుకొని గ్రామ,మండల, నియోజకవర్గ స్థాయి నాయకుల వరకు ధైర్యంగా ముందుకు సాగాలని, బయ్యారం మండలంలో సర్పంచ్, ఎంపీటీసీల స్థానాలను అధిక సంఖ్యలో గెలిపించే బాధ్యతను సవాలుగా తీసుకోవాలని,ప్రతి కార్యకర్తను కంటికి రెప్పాలా కాపాడుకుంటామని ఆయన కార్యకర్తల్లో మనోధైర్యం కల్పించారు. త్వరలో జరగబోయే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో బయ్యారం మండలంలోని అన్ని పంచాయతీ ల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కే ఓటు వెయ్యడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందని,రాబోయే ఖరీఫ్ సీజన్ నుండి రైతు భరోసా పూర్తిగా రద్దు చేసే ప్రయత్నం జరుగుతుందని,వృద్దులకు,వితంతువులకు 4 వేల పెన్షన్,దివ్యాంగులకు 6 వేల పెన్షన్,మహిళలకు ప్రతీ నెల ఖాతాలో 2500 జమ,పెళ్ళైన ఆడపిల్లకు తులం బంగారం,పేదలకు పది లక్షల రూపాయల ఆరోగ్య భీమా,తెలంగాణ ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం,గౌరవ భృతి,రైతులకు,కౌలు రైతులకు 15వేల రూపాయలు,రేషన్ డీలర్లకు 5వేలగౌరవ వేతనం లాంటి ఎన్నో హామీలు హామీలకే పరిమితమయ్యాయని,నాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయడం లేదని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగౌతుందని అప్పటివరకు నాయకులు,కార్యకర్తలు సహనంతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం




**పరకాల, జూన్ 21, ప్రజా జ్యోతి**
శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో నిర్వహించిన అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బిజెపి ఆధ్వర్యంలో యోగ దినోత్సవాన్ని పరకాల బిజెపి కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు ప్రారంభించారు.

